మనం
కడప | అన్నమయ్య

## సర్ కార్యక్రమంలో టిడిపి కార్యవర్గానికి దిశా నిర్దేశం చేసిన కొమ్మ శివ



రైల్వే కోడూరు, జూన్ 03, మనం న్యూస్
తిరుపతి జిల్లా రైల్వే కోడూరు మండల పరిధిలోని స్థానిక రాఘవ రాజాపురం వద్ద ఉన్న టిడిపి నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో బుధవారం టిడిపి కేంద్ర పార్టీ కార్యాలయం ఆదేశాల మేరకు టిడిపి రైల్వే కోడూరు నియోజకవర్గ బాధ్యులు ముక్కా రూపానంద రెడ్డి పిలుపు మేరకురాజంపేట పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు కొమ్మ శివ ఆధ్వర్యంలో ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఇచ్చినటువంటి సర్ ప్రోగ్రాం సమగ్ర ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా బి ఎల్ ఎ, క్లస్టర్ ఇంచార్జ్ లకు మరియు యూనిట్ ఇన్చార్జిలకు ఓట్ల మార్పులు చేర్పులు గురించి దిశా నిర్దేశం చేయడం జరిగిందని అంతేకాకుండా ఫారం సంఖ్య 6,7,8 ల మీద మరియు ఓటర్ వెరిఫికేషన్ పై అవగాహన కల్పించడం జరిగిందని కొమ్మ శివ తెలియజేశారు.





# నిరంతరం రాజంపేట ప్రజల సేవలోనే

**కంటి వెలుగు కార్యక్రమం తో కంటి సమస్యలకు పరిష్కారం – జాబ్ మేళాతో నిరుద్యోగ సమస్యకు పరిష్కారం**
**కంటి అద్దాల పంపిణీతో బాధ్యత తీరిపోలేదు. - రాజంపేట అభివృద్ధికి కట్టుబడి ఉన్నా**
**టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు**



రాజంపేట జూన్03(మనంన్యూస్) నిరంతరం రాజంపేట ప్రజలతోనే ఉంటానని, కంటి వెలుగు కార్యక్రమంతో కంటి సమస్యలు,జాబ్ మేళా తో నిరుద్యోగ సమస్యలకు తమ వంతు పరిష్కారం చూపామని,భవిష్యత్తులో రాజంపేట అభివృద్ధికి ఇక్కడి ప్రజల సమస్యల పరిష్కారానికి మరింతగా చొరవ చూపి రాజంపేట ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకునేలా ముందుకు వెళ్తానని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. బుధవారం రాజంపేట టిడిపి కార్యాలయంలో కంటి వెలుగు కార్యక్రమం ద్వారా వైద్య సేవలు అందుకున్న వారికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వెలుగు ద్వారా కంటి అద్దాలు పంపిణీ చేయడం తో పాటు అవసరమైన వారికి ఆపరేషన్ చేయించామని,భవిష్యత్తులో మరిన్ని వైద్య శిబిరాలతో పాటు పేదలకు ఉపయోగపడే ప్రతి కార్యక్రమాన్ని రాజంపేటలో నిర్వహిస్తామని కూటమి ప్రభుత్వం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతోపాటు తమ వ్యక్తిగతంగా కూడా ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటూ రాజంపేట నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామని, ఇందుకు ప్రతి ఒక్కరూ ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మన్నూరు సొసైటీ అధ్యక్షులు ముల్లగూరి సుబ్రహ్మణ్యం నాయుడు, పోలి నీటి సంఘం చైర్మన్ నాగినేని నాగేశ్వర్ నాయుడు, కౌన్సిలర్ రాజేష్, మండల అధ్యక్షులు, రవికుమార్ నాయుడు, గజ్జల నరసింహారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు బాపనయ్య నాయుడు, మండల క్లస్టర్ ఇంచార్జ్ దగ్గుబాటి వెంకటేశ్వర్లు నాయుడు,కో క్లస్టర్ ఇంచార్జ్ సతీష్ నాయుడు,రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి మందా శ్రీనివాసులు, యూనిట్ ఇంచార్జ్ మహమ్మద్ అలీ,వడ్ల అంజిబాబు ఆచారి,రేడియంట్ సంస్థ సభ్యులు మనోజ్ రెడ్డి,విజన్ 2047 సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పెన్నా నదిలో అక్రమ ఇసుక అక్రమ రవాణా

### రైతుల ముసుగులో ఇసుక దోపిడి

### గుట్టలు గుట్టలుగా ఇసుక డంపింగ్లు





సిద్ధవటం, జూన్ 3(మనం న్యూస్) : రైతుల ముసుగులో ఇసుక దోపిడీ చేసి కేటుగాళ్లు సొమ్ము చేసు కుంటున్న అధికారులు చర్యలు చేపట్టక పెన్నా నది కొల్లగొట్టి వేల రూపాయలు ప్రభుత్వ ఖజానా లూటీ చేస్తున్నారు భూగర్భ జలాలు అట్టడుగు అంతరించిపోయి రైతు పొలాలు దెబ్బతినే అవకాశం ఉందని రైతన్నలు తమ గోడు వెళ్లబోసుకుంటున్నారు మండలం లోని పెన్నా పరివాహ ప్రాంతాలలో ఇసుక మాఫియా చెలరేగిపోతున్నారు కొన్ని గ్రామీణ ప్రాంతాలలో ఇసుక డంపింగులు జోరుగా కొనసాగుతు న్నాయి, మాచుపల్లి కడప రహదారిలో కొన్ని స్థావరాలలో ఇసుక డంపింగ్లు జోరుగా సాగుతున్నాయి రైతుల పంట పొలాలకు ఇసుక రవాణా చేసుకోవడానికి అధికారులు అనుమతులు ఇస్తే ఇసుక మాఫియా ఇదే అదును చూసుకొని రెచ్చిపోతున్నారు.

ఈ విషయమై మండల తాసిల్దార్ ఆకుల తిరుమల బాబు వివరణ కోరగా కొంతమంది రైతులు తమ పొలాలకు ఖరీఫ్ సీజన్లో పంచలు సాగు చేసుకోవడానికి పొలాల్లో ఇసుక తోలుకోవడానికి లింగంపల్లి, మాచుపల్లి,టక్కోలి గ్రామానికి చెందిన రైతులకు పంట పొలాలకు మాత్రమే ఇసుక అనుమతులు ఇచ్చామని రైతుల ముసుగులో ఇసుక డంపింగ్లు చేస్తే కఠినమైన చర్యలు తప్పవనిఇసుక డంపింగ్ యార్డులు పై దాడులు నిర్వహిస్తామన్నారు

# పొన్నం ప్రభాకర్ నోరు అదుపులో పెట్టుకో

**తెలంగాణలో వివిధ సాకులతో జనసేన ప్రభంజనాన్ని ఆపడం మీ తరం అవుతుందా?**
**ఒంటినిండా"మచ్చలే "అవి ఒంటికైతే వ్యక్తిగతం**
**విలేకర్ల సమావేశంలో రాజంపేట జనసేన పార్టీ పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ**





రాజంపేట జూన్ 3(మనం న్యూస్) రాజంపేట జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాకిస్తాన్ ని ప్రేమించే వాళ్ళు ఆంధ్ర, తెలంగాణ ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారు. తెలంగాణ ప్రజల పేరుతో పొన్నం ప్రభాకర్ చేస్తున్న దిగజారుడు రాజకీయాలకు చెక్ పెట్టే సమయం వచ్చింది!

**అస్సలు నువ్వెవరు పొన్నం ప్రభాకర్?**
నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ప్రతినిధివి అన్నట్టు బిల్డప్ ఇవ్వడానికి నీకేం హక్కు ఉంది? అంతగా ఇది నీ జాగీరు అనుకుంటే... తెలంగాణ సరిహద్దుల్లో కూర్చొని వచ్చిపోయే వాళ్లకు చెప్పుకొండి?




**సహాయం చేయడం అహంకారమా?:** కష్టకాలంలో గద్దర్ అన్నకు పవన్ కళ్యాణ్ గారు అండగా నిలబడితే... దాన్ని దళిత వర్గాలకు ముడిపెట్టి రాజకీయం చేయడం మీ సంకుచితత్వానికి నిదర్శనం. సహాయం చేయడాన్ని అహంకారం అనడం ఏంటి?

చిచ్చు పెట్టడమే మీ పని: ఆంధ్ర, తెలంగాణ ప్రజలు ఒకరినొకరు గౌరవించుకుంటూ సామరస్యంగా బతుకుతుంటే... మళ్లీ ప్రాంతీయ విభేదాలు రేపి పబ్బం గడుపుకోవాలని చూస్తోంది మీరే.

**మైండ్ సెట్ మార్చుకోండి:** పవన్ కళ్యాణ్ గారి మాటలను వంకరగా తిప్పి, హైదరాబాద్ను పాకిస్తాన్ అంటూ లేనిపోని రంగులు పూయడం ఆపండి. మైండ్ సెట్ మార్చుకోవాల్సింది పవన్ కళ్యాణ్ గారు కాదు, మీరే!

రాజకీయ లబ్ధి కోసం ప్రజల మధ్య గోడలు కట్టాలని చూస్తే తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# రాబోయే ఎన్నికల దృష్ట్యా పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలి

### నాయకులకు, కార్యకర్తలకు ముక్కావరలక్ష్మి పిలుపు

ఓబులవారిపల్లి, జూన్ 03, మనం న్యూస్
ఓబులవారిపల్లి మండలంలోని పలు పంచాయతీలకు చెందిన నాయకులు, కార్యకర్తలతో రైల్వేకోడూరు నియోజకవర్గం టిడిపి పార్టీ ఇంచార్జ్ మరియు కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి గారి ఆదేశాల మేరకు సమావేశం నిర్వహించిన ముక్కా వరలక్ష్మి ఈ సందర్భంగా రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీని మరింత బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు.

ఈ సందర్భంగా ముక్కా వరలక్ష్మి మాట్లాడుతూ పార్టీ శ్రేణులంతా ఎలాంటి మాట పట్టింపులు, విభేదాలకు తావులేకుండా ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామ స్థాయి నుంచి పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు.అలాగే ఓటరు జాబితా మార్పులు, చేర్పులు, సవరణలు మరియు ఇతర ఎన్నికల సంబంధిత అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ఓటర్లకు సంబంధించిన సమస్యలు లేదా ఎన్నికల ప్రక్రియలో ఎదురయ్యే ఇబ్బందులను వెంటనే పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు, నాయకులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ఏ సమస్య ఉన్నా వెంటనే తెలియజేస్తే తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త బాధ్యతతో పనిచేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఓబులవారిపల్లి మండలం నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## వంట ఏజెన్సీ హెల్పర్లకు శిక్షణ సమావేశం

ఒంటిమిట్ట మే 3 (మనంన్యూస్) : ఒంటిమిట్ట మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం లో పనిచేయుచున్న వంట ఏజెన్సీ మరియు హెల్పర్లకు శిక్షణ మరియు వంటల పోటీలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఒంటిమిట్ట వేదికగా బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి వీరశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వము అత్యంత చొరవతో పౌష్టికాహార భోజనాన్ని విద్యార్థులకు అందిస్తున్నదని అన్నారు. విద్యార్థులు ఆరోగ్యకరంగా ఉన్నప్పుడే విద్యను చక్కగా అభ్యసిస్తారని అన్నారు. గత 25 సంవత్సరాలుగా పాఠశాలలలో వంట విధులను నిర్వహిస్తున్నామని, మమ్ములను ఇప్పుడు తీసివేస్తే మేము ఏమి చేయాలని ప్రశ్నించారు. వారు లేవనెత్తిన ప్రశ్నలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని మండల విద్యాశాఖ అధికారి వారికి సమాధానం తెలియజేశారు. అనంత వంట ఏజెన్సీ మరియు సహాయకులకు నిర్వహించిన వంటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం నిర్వహించారు. ఎంపీపీ ఎస్ కొండమాచపల్లి ప్రథమ స్థానంలోనూ, జడ్పీహెచ్ఎస్ మండపంపల్లి ద్వితీయ స్థానంలోనూ, జడ్పీహెచ్ఎస్ కొత్త మాధవరం తృతీయ స్థానంలోనూ, జడ్పీహెచ్ఎస్ చెంతరాజుపల్లి చతుర్ధ స్థానంలోనూ నిలిచినట్లు వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్న భోజన సిబ్బంది యూనియన్ సెక్రటరీ చాంద్ భాష, మండల పరిధిలోని వంట ఏజెన్సీ మరియు సహాయకులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం, కారు ఢీ వ్యక్తికి గాయాలు



సిద్ధవటం, జూన్ 3(మనం న్యూస్ ) : కడప చెన్నై జాతీయ రహదారి నందు మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తికి గాయాలు తగలడంతో మెరుగైన వైద్య చికిత్సల కోసం 108 అంబులెన్స్ లో కడప రిమ్స్ తరలించారు మండలంలోని, కడప చెన్నై జాతీయ రహదారి, మాధవరం 1 బంగారు పేట గంగమ్మ గుడి దేవస్థానం సమీపాన ఆళ్లగడ్డ నుండి ద్విచక్ర వాహనంలో సుదర్శన్, వెంకటేశ్వర్లు అనే ఇరువురు తిరుపతి వైపు వెళ్తుండగా రాజంపేట వైపు నుండి కడప ఓంశాంతినగర్ చెందిన ఆనంద్ అనే వ్యక్తి కారు డ్రైవింగ్ చేస్తూ ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో సుదర్శన్ అనే వ్యక్తికి గాయాలు తగిలాయి జరిగిన ఘటన స్థలానికి హైవే పెట్రోలింగ్ పోలీసులు చేరుకొని గాయపడ్డ వ్యక్తిని 108 అంబులెన్స్‌లో మెరుగైన వైద్య సేవలు కోసం కడప రిమ్స్ తరలించారు జరిగిన ఘటనపై మండల ఎస్సై హారిక ఆధ్వర్యంలో పోలీసులు విచారిస్తున్నారు

## క్షేత్రస్థాయి సిబ్బందితో అవగాహన సమావేశం: ఏవో




ముద్దనూరు, జూన్, 03, (మనం న్యూస్): మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని మండల వ్యవసాయ అధికారి కార్యాలయ భవనంలో బుధవారం వ్యవసాయ అధికారి వెంకట కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రైతు సేవా కేంద్ర సిబ్బందికి సమీక్ష సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో రైతులు ఏపీ ఎయిమ్స్ యాప్ ద్వారానే పంటలకు కావలసిన ఎరువులు డి ఏపి యూరియా వంటి వాటిని రైతులకు అందించే విధానంపై అవగాహన కల్పించారు. ప్రతి రైతుకు సకాలంలో ఎరువులు సమృద్ధిగా అందే విధంగా పనిచేయాలని పేర్కొన్నారు. ఖరీఫ్ 2025 పంట నమోదు లో మార్పులు చేర్పులు చేసుకోవడానికి రైతు సేవా కేంద్ర సిబ్బందికి వెబ్ లాగిన్ లో అవకాశం కలదు అని రైతు పేరు, పంట పేరు, విస్తీర్ణం మొదలగు వాటిని మార్పులు చేసుకోవచ్చును అన్నారు. రైతుకు కావలసిన ఎరువుల పరిమాణంను మూడు విడతల్లో అందించడం జరుగుతుంది. ఒక విడత ఎరువులు తీసుకున్న రోజు నుంచి 20రోజుల వ్యవధి తర్వాత మరలా ఎరువులు తీసుకోనుటకు అవకాశం ఉంటుందని ప్రతి రైతు సద్వినియోపరచుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సేవ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తుల ప్రారంభం


బ్రహ్మంగారిమఠం మనంన్యూస్: మండల పరిధిలోని అర్హులైన పేద, చిన్న మరియు సన్నకారు రైతులు తమ భూముల్లో పండ్ల తోటల పెంపకానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 2026–27 సంవత్సరానికి దరఖాస్తు చేసుకోవాలని మండల అభివృద్ధి అధికారి రామచంద్రారెడ్డి ఓ ప్రకటనలో తెలియజేశారు. ఇందుకు అర్హులైన రైతులు డ్రైల్యాండ్ హార్టికల్చర్ లేదా ఈజీఎస్, ఎంఐపి పథకాల క్రింద మామిడి, జామ, నిమ్మ తదితర పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ దరఖాస్తుతో పాటు పాస్‌బుక్ నకలు, 1బి, చిన్న/సన్నకారు రైతు ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, జాబ్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, భూమి ఫోటోలు, సాయిల్ టెస్టింగ్ కార్డు మరియు ఇతర సంబంధిత పత్రాలను జతపరచాలి అన్నారు.రైతులు సమీప గ్రామ సచివాలయం, ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్ లేదా మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయాన్ని సంప్రదించి దరఖాస్తు ఫారాలను పొందవచ్చు అని అర్హులైన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ వ్యవసాయ ఆదాయాన్ని పెంచుకోవాలని ఆయన కోరారు.

# బాధితులకు అండగా ముక్కారూపానంద రెడ్డి ఫౌండేషన్

**లివర్ సమస్యతో బాధపడుతున్న యువకునికి లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించిన ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్**

**సమస్య తెలుసుకున్న వెంటనే స్పందించి బాధితులకు 1 లక్ష రూపాయల చెక్ ను అందజేసిన శ్రీ ముక్కా వరలక్ష్మి**

**ప్రజల కోసం, ప్రజల కొరకు, ప్రజాసేవలో నిరంతరం ముక్కారూపానంద రెడ్డి ఫౌండేషన్**





రైల్వే కోడూరు, జూన్ 03, మనం న్యూస్ : తిరుపతి జిల్లా రైల్వే కోడూరు మండల పరిధిలోని ఉర్లగడ్డ పోడు పంచాయతీ గజ్జల వారి పల్లి గ్రామం కు చెందిన యామల లోకేష్ అనే యువకునికి ఇటీవల కామెర్లు రావడంతో తిరుపతిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ లివర్ పూర్తిగా చెడిపోయిందని తెలుసుకున్న చెన్నై ప్రైవేట్ హాస్పిటల్ లో చేర్పించగా లివర్ మార్పిడి చేయాలని దానికి 60 లక్షల రూపాయల వరకు ఖర్చవుతుందని తెలియరాగా ఈ విషయం తెలుసుకున్న యామల లోకేష్ తల్లిదండ్రులు వెంకటరమణ, భవానీ లు ఆర్థిక సాయం కొరకు ఎదురుచూస్తున్న సమయంలో విషయం తెలుసుకున్న రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మరియు కూడా చైర్మన్, ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ అధినేత ముక్కా రూపానంద రెడ్డి వెంటనే స్పందించి బాధితుని తల్లిదండ్రులకు ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి చేతుల మీదుగా బుధవారం వారి స్వగృహం నందు (1,00,000)ఒక లక్ష రూపాయల చెక్కును అందజేసి వారి ఉదారత ను చాటుకున్నారు. చెక్కును అందజేసిన అనంతరం ముక్కా వరలక్ష్మి మాట్లాడుతూ లోకేష్ అనే యువకునికి అతి చిన్న వయసులోనే ఇటువంటి సమస్య రావడం చాలా బాధించదగ్గ విషయమని ఎంతో భవిష్యత్తు ఉన్నటువంటి లోకేష్ సంపూర్ణమైన ఆరోగ్యవంతుడై తిరిగి రావాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతున్ని కోరుకుంటున్నానని తెలియజేస్తూ, మన ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సాయం అందించడం జరిగిందని, ఇంకా ఏదైనా కావాలన్నా కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మెరుగైన వైద్యం చేయించే విధంగా కృషి చేస్తామని ఆమె తల్లిదండ్రులకు భరోసానిచ్చారు. వారి సమస్యను తెలుసుకొని ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సాయం అందించినందుకు గాను బాధితులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన “పల్లె నిద్ర” కార్యక్రమాల్లో ప్రజల సమస్యలపై అవగాహన, పరిష్కార చర్యలు

- సైబర్ నేరాలు, డ్రగ్స్, మహిళలు మరియు చిన్నారులపై నేరాల నివారణపై ప్రత్యేక అవగాహన
- రోడ్డు భద్రత, బాల్య వివాహాల నిర్మూలన, మహిళల భద్రత అంశాలపై ప్రజలకు సూచనలు
- గ్రామస్థులతో ప్రత్యక్షంగా మమేకమై స్థానిక సమస్యలు తెలుసుకున్న పోలీసు అధికారులు



రైల్వేకోడూరు, జూన్ 03, మనం న్యూస్ : తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు “పల్లె నిద్ర” కార్యక్రమాలను నిర్వహించి గ్రామీణ ప్రాంత ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామస్థుల సమస్యలను తెలుసుకొని, వాటి పరిష్కారానికి అవసరమైన సూచనలు అందించారు. అలాగే ప్రజల్లో నేరాల పట్ల అవగాహన పెంపొందించే లక్ష్యంతో సైబర్ నేరాలు, మహిళలు మరియు చిన్నారులపై జరిగే నేరాలు, మాదక ద్రవ్యాల వినియోగం, బాల్య వివాహాల దుష్పరిణామాలు, రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ నిబంధనల పాటింపు వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల భద్రతకు ప్రభుత్వం మరియు పోలీసు శాఖ అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలు, మహిళా రక్షణకు అందుబాటులో ఉన్న అత్యవసర సేవలు, శక్తి యాప్ వినియోగం గురించి వివరించారు. అదేవిధంగా సోషల్ మీడియా, ఆన్‌లైన్ లావాదేవీలు, నకిలీ లింకులు, ఫోన్ కాల్స్, పెట్టుబడి మోసాలు, డిజిటల్ అరెస్టు వంటి సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల వినియోగం వల్ల వ్యక్తిగత, కుటుంబ మరియు సామాజిక జీవితాలపై తీవ్ర ప్రతికూల ప్రభావాలు ఉంటాయని వివరించారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, బాలల విద్య, ఆరోగ్యం మరియు భవిష్యత్తుపై వాటి ప్రభావం గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు మాట్లాడుతూ, “పోలీసులు ప్రజలకు మరింత చేరువ కావడం, గ్రామీణ ప్రాంతాల్లో సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కార మార్గాలను సూచించడం ‘పల్లె నిద్ర’ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం. ప్రజలు సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాలు, మహిళలు మరియు చిన్నారులపై జరిగే నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు కనిపించినా వెంటనే పోలీసులకు లేదా డైల్ 112 కి సమాచారం అందించి సహకరించాలి” అని తెలిపారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు తిరుపతి జిల్లా పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తోందని, ప్రజల సహకారం పోలీసులకు ఎంతో అవసరమని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రతి ఒక్కరు సనద్ధమవ్వాలి

**టిడిపి క్లస్టర్, యూనిట్, గ్రామ కమిటీ అనుబంధ సంఘాలతో పార్టీ నాయకులు ప్రత్యేక సమావేశం**



చిట్వేలి జూన్ 3 మనం న్యూస్ ప్రతినిధి: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు చిట్వేలిలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో బుధవారం మండలంలోని టీడీపీ పార్టీ యూనిట్ ఇన్‌చార్జ్‌ల పర్యవేక్షణలో నిర్వహించిన ఈ సమావేశం విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు కాకర్ల నాగార్జున హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం ప్రతి నెల మొదటి బుధవారం యూనిట్ స్థాయి సమావేశం, రెండవ బుధవారం మండల స్థాయి సమావేశం నిర్వహించడం. ఈ సమావేశాల ద్వారా గ్రామ కమిటీలు, క్లస్టర్‌లు, యూనిట్ ఇన్‌చార్జ్‌లు మరియు అనుబంధ సంఘాల అభిప్రాయాలను సేకరించి, పార్టీ చేపడుతున్న సంక్షేమం మరియు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించడం. అలాగే సార్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం) పై ప్రతి బూత్ స్థాయిలో అప్రమత్తంగా ఉండి, అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదై ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించడం జరిగింది. అదేవిధంగా ఈనెల 12వతేదీ నుండి అమలులోకి రానున్న పింఛన్ కార్యక్రమానికి సంబంధించి అవ్వాతాతలకు అవసరమైన సహాయ సహకారాలు అందించి అర్హులైన ప్రతి పింఛన్ లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా కృషి చేసి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ వెంకటేష్ రాజు, కో–క్లస్టర్ ఇన్‌చార్జ్ గిరిబాబు, యూనిట్ ఇన్‌చార్జ్ బండారు శివ, పలువురు గ్రామ కమిటీ అధ్యక్షులు, బూత్ ఇన్‌చార్జ్‌లు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చట్టాలపై మహిళలకు అవగాహన అవసరం: ఎస్సై



సిద్దవటం జూన్ 3(మనం న్యూస్): మహిళలకు చట్టాలపై అవగాహన అవసరమని సిద్ద వటం ఎస్సై హారిక తెలిపారు. సిద్దవటం ఎంపీడీఓ కార్యాలయం సభా భవనంలో బుధవారం కడప జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మహిళల భద్రత, పిల్లల సంరక్షణ పై మహిళలకు అవగాహన కార్యక్రమం ఎంపీడీఓ ఫణి రాజకుమారి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై హారిక మాట్లాడుతూ లైంగిక నేరాల నుంచి పిల్లల సంరక్షణ చట్టం 2012 (ఫోక్సో యాక్ట్) పై అవగాహన కల్పించారు. అలాగే సైబర్ నేరాలు, పిల్లలపై పర్యవేక్షణ, చైన్ స్నాచింగ్ వంటి వాటిపై అవగాహన కల్పించారు. మీ భద్రత... మీ హక్కు అని 1098,1930 టోల్ ఫ్రీ నెంబర్ లపై అవగాహన కల్పించారు. పిల్లలు ఫోన్‌లకు ఆకర్షితులై చెడిపోతున్నారని పిల్లల పట్ల తల్లిదండ్రులు పర్యవేక్షణ అవసరమన్నారు. ఎవరైనా మీ మొబైల్ కి ఫోన్ చేసి, బ్యాంకు నుండి ఫోన్ చేస్తున్నాము మీ అకౌంట్ నెంబర్, ఆధార్ అడిగినప్పుడు జాగ్రత్త వహించి సైబర్ నేరగాళ్ల చేతిలో మోస పోవద్దని బస్టాండు, రైల్వే స్టేషన్లు వివిధ జనసంద్రోహం ఉన్న ప్రదేశాలలో కొంతమంది 500 నోటు కింద పడి వేసి డబ్బు మీదేనా అడిగినప్పుడు ఆ నోటు ఎవరు పట్టుకోవద్దని మిమ్మల్ని మోసం చేసి మీ దగ్గర ఉన్న డబ్బులు లాగేసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఫణి రాజకుమారి, ఎంఈఓలు, నాగరత్న, ఆవుల అరుణ, ఏఎస్ఐ సుబ్బరామ చంద్ర, డ్వాక్రా మహిళలు స్థానిక పోలీసులు పాల్గొన్నారు.